

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

అంకితభావంతో పనిచేయాలి

» వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్/కొడంగల్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): అధికారులు అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం ప్రభుత్వ కళాశాలలు, పాఠశాల భవనాల మరమ్మతు పనుల పురోగతిపై కళాశాల ప్రిన్సిపాళ్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సెప్టెంబర్ 30 తేదీలోపు మరమ్మతు పనులు పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదనే ఉద్దేశంతో భవనాల మరమ్మతుల నిమిత్తం నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు వేగవంతం కాకపోవడంపై కారణాలను అడిగి తెలుసుకున్నారు. సెప్టెంబర్ 30వ తేదీలోగా కళాశాలల్లో మరమ్మతు పనులతో పాటు పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో శిథిలావస్థలో ఉన్న పాఠశాలల భవనాల మరమ్మతులకు నివేదిక రూపొందించాలని సూచించారు. అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్ నాయక్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారులకు సూచించారు. కొడంగల్‌లో పర్యటించిన కలెక్టర్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న భవన మరమ్మతు పనులను పరిశీలించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ కార్యాలయ పనులను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ దీపక్ శ్యామ్సన్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ ఉన్నారు.

టీఎస్‌టీఎస్ ద్వారానే హాజరు నమోదు

» జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి లలితాదేవి

వికారాబాద్, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): సెప్టెంబర్ 1 నుంచి హాజరు నమోదు టీఎస్‌టీఎస్ యాప్ ద్వారానే వేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి లలితాదేవి పేర్కొన్నారు. శనివారం జూమ్ మీటింగ్ ద్వారా పీహెచ్‌సీల వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కుక్కకాటు, పాముకాటు, గర్భిణులకు సేవలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రసవ ప్రణాళికపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. టీబీ ముక్త్ అభియాన్, పోషణ్ అభియాన్, మాతా శిశు సంరక్షణ కార్డుల పంపిణీ, మహిళల సంరక్షణ క్లినిక్, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎంసీహెచ్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ పవిత్ర, డాక్టర్ బీబీ జానీ, డాక్టర్ గోపాల్, డాక్టర్ నిరోషా, డిప్యూటీ డెమో శ్రీనివాసులు పాల్గొన్నారు.



పరిగి శివారులో రాత్రి పూట మట్టి తవ్వకాలు

మట్టి మాయం!

చీకటిపడగానే ఎక్స్‌కవేటర్లు, టిప్పర్ల మోత

» అనుమతి లేకుండా మట్టి దందా

» అధికార పార్టీ నేతల అండదండలు!

» గుట్టలు కరిగి లోయలుగా మారుతున్న వైనం

» అధికారులకు కాసుల పంట!

అక్రమార్కుల మట్టి వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా మారింది. పరిగిలో అనుమతులు లేకుండా మట్టిని అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకున్నారు. రాజకీయ పలుకుబడి, అధికారుల అండదండలతో ఇష్టారాజ్యంగా దందా కొనసాగిస్తున్నారు. చీకటి పడిందంటే చాలు ఎక్స్‌కవేటర్లు, టిప్పర్లు రోడ్లపై సందడి చేస్తున్నాయి. ఈ అక్రమ దందాపై ఎవరైనా అడిగితే ఎదురుదాడులు తప్పడం లేదు. దొంగదారిన మట్టిని తరలిస్తున్న టిప్పర్లతో పలుమార్లు ప్రమాదాలు జరిగినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

పరిగి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): మట్టి తరలింపు పరిధిలోకి వచ్చే ప్రభుత్వ శాఖల అధికారులకు అడిగినంతా ఇస్తే వారు తమకెందుకులే అని చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ మట్టి తరలింపు ద్వారా కొందరు వ్యాపారులు నిత్యం లక్షల్లో అక్రమంగా సంపాదిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. మట్టే కదా.. అదేం.. చేస్తారని అనుకోవచ్చు. కానీ అందులోనే ఉంది దందా అని స్థానికులు అంటున్నారు. రాత్రికి, రాత్రే మట్టిని మాయం చేస్తున్నారు. గుట్టలను తవ్వేస్తున్నారు. చెరువులను, కట్టలను కూడా వదలడం లేవు. రాత్రింబవళ్లు తవ్వకాలు జరిపి లోయలుగా మారుస్తున్నారు. ఈ తవ్వకాలన్నీ ప్రభుత్వ భూముల్లోనే జరుగుతున్నాయి. ఈ విధంగా లభ్యమవుతున్న మట్టిని నిబంధనలకు విరుద్ధంగా టిప్పర్లు, ట్రాక్టర్లు, లారీల ద్వారా అక్రమంగా తరలిస్తున్నారు. ప్రభుత్వానికి ఆదాయం కల్పించే ఈ మట్టిని ఇష్టారాజ్యంగా తరలిస్తున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. అక్రమార్కులు నామ్‌కేవాస్తే నాలుగైదు ఎకరాల అనుమతి పొంది వందల ఎకరాల్లో మట్టిని తోడుతున్నారు. రెవెన్యూ, మైనింగ్, పోలీస్ శాఖల అధికారులు, వ్యాపారులు కుమ్మక్కై మట్టి తరలింపును నిరాటకంగా కొనసాగిస్తున్నారు. పరిగి ప్రాంతంలోని అసైన్డ్, ప్రభుత్వ

మిగతా 8వ పేజీలో..



పరిగి శివారులో తవ్వకాలతో లోయగా మారిన ప్రభుత్వ భూమి

తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్ల బదిలీలు

వికారాబాద్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో పలువురు తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు బదిలీ అయ్యారు. కొడంగల్ తహసీల్దార్ విజయకుమార్ పూడూరు తహసీల్దార్‌గా బదిలీ కాగా, అక్కడ పనిచేసిన భరత్‌గౌడ్ కలెక్టరేట్‌కు బదిలీ అయ్యారు. కలెక్టరేట్ సీ సెక్షన్ సూపరింటెండెంట్‌గా పని చేసిన దీపక్ శ్యాంసన్‌ను కొడంగల్ తహసీల్దార్‌గా బదిలీ చేశారు. దుద్యాల నాయబ్ తహసీల్దార్ వీరేష్ పూడూరుకు బదిలీ కాగా, పూడూరులో డిప్యూటేషన్‌పై వచ్చిన వెంకటాచారిని దౌల్తాబాద్‌కు బదిలీ చేశారు. వికారాబాద్ ఆర్డీవో కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్‌గా పనిచేసిన చాంద్‌పాషా బొంరాస్‌పేట్‌కు బదిలీ అయ్యారు.

భాషా పండితులను అప్‌గ్రేడ్ చేయాలి

వికారాబాద్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): డీఎస్సీ 2024లో నియామకమైన భాషా పండితుల పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని ఆర్‌యూపీపీ రాష్ట్ర కార్యదర్శి సి.రాజశేఖర్ కోరారు. గతేడాది భాషా పండితుల అప్‌గ్రేడేషన్ అనంతరం మిగిలిన తెలుగు, హిందీ, ఉర్దూ తదితర భాషా పండితులతోపాటు ఇతర ఉపాధ్యాయులకు న్యాయపరంగా ఎదురైన అడ్డంకులను అధిగమించి స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గత డీఎస్సీల్లో నియామకమైన భాషా పండితుల పోస్టులను అప్‌గ్రేడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

అల్వాల్ వైద్యాధికారిపై సస్పెన్షన్ వేటు

మేడ్చల్, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు అల్వాల్ పీహెచ్‌సీ వైద్యాధికారిణి శ్వేతపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ నెల 26న అల్వాల్‌లోని పీహెచ్‌సీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీలోని ల్యాబొరేటరీ, మందుల నిల్వలలను, ఆసుపత్రికి సంబంధించిన పలు రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీ రోజున పీహెచ్‌సీ వైద్యాధికారిణి శ్వేత సెలవు లేకుండానే విధులకు గైర్హాజరయ్యారు. దీంతో విధుల్లోలేని శ్వేతపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిణి ఉమాగౌరిని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డీఎంహెచ్‌వో అల్వాల్ పీహెచ్‌సీ వైద్యాధికారిని శ్వేతను విధుల నుంచి సస్పెండ్ చేశారు.

వైద్య సేవల్లో ఆదర్శం..

డాక్టర్ ఖోలేసాబ్

ఫ్యామిలీ డాక్టర్‌గా తాండూరులో సుపరిచితం

» ఉద్యోగ విరమణ పొందినా వైద్య వృత్తిలోనే..

» ఎన్నో అవార్డులు, రివార్డులు కైవసం

» 1976లో ముఖ్యమంత్రి జలగం వెంగళరావు చేతుల మీదుగా అవార్డు

» నాలుగు దశాబ్దాలుగా పేదలకు వైద్యసేవలు



Sunday Special

ఫ్యామిలీ డాక్టర్ అంటే ఎవరికీ తెలియని కాలమది. ఇంకా పాతకాలం విలువలు మరిచిపోకుండా తన వైద్య వృత్తిని కొనసాగిస్తున్నారు డాక్టర్ నగేశ్‌చంద్ర ఖోలే. తాండూరు పరిసర ప్రాంతాల్లో ఆయనంటే అందరికీ సుపరిచితమే. వైద్యాధికారిగా ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో పరిపాలనాధ్యక్షుడిగా పేరుగడించారు. కలరా, అమ్మవారు, పోలియో, టీబీ వంటి కేసుల నివారణకు, కుటుంబ నియంత్రణ వ్యాసెక్టమీ శస్త్రచికిత్సల కోసం ఆయన చేసిన కృషి మరువలేనిది. ఉద్యోగ విరమణ పొందినా, తొమ్మిది పదుల వయస్సులోనూ పేదలకు నామినల్ ఫీజుతో వైద్యం అందిస్తూ 'మన ఫ్యామిలీ డాక్టర్'గా ఆదర్శంగా నిలుస్తున్నారు.

తాండూరు, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): డాక్టర్ నగేశ్‌చంద్ర ఖోలే ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా ఉన్న సమయంలో ఆస్పత్రి సమయం కంటే పది నిమిషాలు ముందుగానే ఉండేవారు. క్రమ శిక్షణకు ఆయన మొదటి ప్రాధాన్యం ఇచ్చేవారు. తాను నమ్మిన వైద్య వృత్తిని ఇంకా కొనసాగిస్తున్నారు. 1966లో గాంధీ ఆస్పత్రిలో ఎంబీబీఎస్ పూర్తి చేసిన ఖోలే 1965లో హౌస్‌మెన్‌షిప్ తర్వాత 1968 నుంచి 1971వరకు పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రభుత్వ వైద్యులుగా నియమితులయ్యారు. 1971-74లో తాండూరు టీబీ క్లినిక్ వైద్యుడిగా పని చేసి 1974-85లో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా పదోన్నతి పొందారు. 1985-88లో బషీరాబాద్ సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా, 1988-95లో పీపీ యూనిట్ వైద్యులుగా పని చేసి 1994లో డిప్యూటీ సివిల్ సర్జన్‌గా పదోన్నతి పొంది 98 వరకు తాండూరు ప్రభుత్వ ఆస్పత్రిలో పని చేశారు. తిరిగి 1998లో సివిల్ సర్జన్‌గా పదోన్నతి పొంది 2001 వరకు తాండూరు ఆస్పత్రిలో పని చేశారు. 2000 సంవత్సరంలో జిల్లా వైద్య విధాన పరిషత్ కోఆర్డినేటర్‌గా మెడికల్ సూపరింటెండెంట్‌గా పని చేసి 2001లో పదవీ విరమణ పొందారు.



జలగం వెంగళరావు చేతులమీదుగా ఉత్తమ వైద్యుడిగా అవార్డు అందుకుంటున్న డాక్టర్ ఖోలే(ఫైల్)

కుటుంబ నేపథ్యం

హైదరాబాద్‌లో బీద కుటుంబానికి చెందిన డాక్టర్ ఖోలే 7వ తరగతి చదువుతుండగా ఏజీ కార్యాలయంలో అకౌంట్స్ అధికారిగా పనిచేస్తున్న

మిగతా 7వ పేజీలో...

ప్రీ ప్రైమరీ తరగతులకు ఇన్‌స్ట్రక్టర్లు

చిన్నారుల బాగోగులు చూసేందుకు ఆయాలు

నియామకాలకు నోటిఫికేషన్ జారీ

7

భూ సర్వేపై అవగాహనకు శిక్షణ పొందాలి

అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

107 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు శిక్షణ తరగతులు

6

వెరైటీ గణేశా..

మట్టి పాత్రలతో వినాయకుడు



తాండూరు పట్టణానికి చెందిన మైక్రో ఆర్టిస్ట్ మధు మట్టి కుండలు, పాత్రలతో గణనాథుడిని తయారు చేసి ప్రత్యేకతను చాటుకుంటున్నారు. కాళికాదేవి ఆలయంలో ప్రతిష్ఠించారు.

- తాండూరు, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి)

కలెక్టరేట్‌లో పూజలు



వికారాబాద్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడికి శనివారం అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్‌తోపాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం గణేశుడిని నిమజ్జనం చేయనున్న సందర్భంగా మూడు రోజులుగా అన్నదానం చేస్తున్నారు. అదనపు కలెక్టర్ సుధీర్ అన్న ప్రసాదాలను ఉద్యోగులకు వడ్డించారు.

లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌కు నిధులివ్వండి

● పనులు ప్రారంభించి పూర్తి చేయండి

● సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యేల వినతి

పరిగి/తాండూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ అసెంబ్లీ నియోజక వర్గంతో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ప్రయోజనం కలిగించే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌కు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరుతూ ఎమ్మెల్యేలు వినతి పత్రాన్ని అందజేశారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బి. మనోహర్‌రెడ్డిలు ఆదివారం ముఖ్యమంత్రిని కలిశారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తే సాగు, తాగు నీటి సమస్య తీరుతుందని తెలిపారు. అలాగే షాద్‌నగర్ నుంచి పరిగి వరకు ఉన్న డబుల్ రోడ్డును నాలుగు లేన్లుగా విస్తరించడానికి నిధులు ఇవ్వాలని కోరారు. అందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.



సీఎంకు వినతి పత్రాన్ని ఇస్తున్న ఎమ్మెల్యేలు



మరికల్ గ్రామంలోని ఆగ్రోస్ కేంద్రానికి యూరియా కోసం తరలివచ్చిన రైతులు

యూరియా కొరత.. తప్పదు వరుస

యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని కన్మన్‌కాల్వ, మరికల్ గ్రామాల్లో యూరియా కోసం రైతులు బారులు తీరారు. యూరియా పంపిణీ చేస్తున్నట్లు తెలియడంతో పలు గ్రామాలకు చెందిన రైతులు శనివారం తెల్లవారుజాము నుంచే క్యూలో నిల్చున్నారు. అయితే లైన్‌లో ఉన్న కొంత మందికే యూరియా అందడంతో మిగతా రైతులు నిరాశతో వెనుదిరిగారు. ప్రభుత్వం యూరియా కొరత లేకుండా సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

- చౌడాపూర్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి)

కార్మికుల చెప్పుల్లోనూ అవినీతి!

నాసిరకం కొని రేటుపై పెయింట్



తాండూరు, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): తాండూరు మున్సిపాలిటీలో ఇంకా అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. శానిటేషన్ మెటీరియల్ కొనుగోలులో రూ.50 లక్షలు అంచనా వేసి టెండర్ లేకుండా కొనుగోలు చేయాలనే ప్రయత్నాలను 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తేవడంతో కలెక్టర్, మున్సిపల్ ఉన్నతాధికారుల మందలింపుతో దానికి రూ.20లక్షలకు కుదించిన విషయం తెలిసిందే. అయితే రూ.20 లక్షలతో కొనుగోలు చేసిన శానిటేషన్ మెటీరియల్‌లోనూ అవినీతి చోటుచేసుకుంది. పారిశుధ్య కార్మికులకు ఇచ్చే చెప్పులు, సబ్బులు, కొబ్బరి నూనె వంటి వాటిపై కూడా బల్దియా అధికారులు కక్కుర్తి పడ్డారు. నాసిరకమైన చెప్పులు, రెయిన్ కోట్లను కొనుగోలు చేశారు. వాటి ధరను ఎక్కువగా చూయించేందుకు రెయిన్ కోట్లపై ఉన్న స్టిక్కర్‌ను తొలగించడంతోపాటు చెప్పులపై ఉన్న ధరలు కనిపించకుండా రేట్లు ఉన్న చోట తెల్లని పెయింటింగ్ రుద్దారు. చెప్పులు తీసుకున్న కార్మికులు ఇదేం పని అని ఆశ్చర్యానికి గురవుతున్నారు. 12 సబ్బులకు ఇచ్చే బదులు ఆరు సబ్బులే ఇవ్వాలని నిర్ణయించినప్పటికీ కార్మికుల నుంచి వచ్చిన వ్యతిరేకతతో 12 సబ్బులను ఇచ్చారు. బెస్ట్ కంపెనీల పేరు చెప్పి మోసం చేశారు. గత మున్సిపల్ కమిషనర్ విక్రంసింహారెడ్డి ఉన్న సమయంలోనే వీటిని కొనుగోలు చేశారు. అయితే వీటికి సంబంధించి కమిషనర్ మున్సిపల్ పరిపాలన విభాగానికి అటాచ్ అయ్యే ఒక రోజు ముందుగానే బిల్లులు చేసినట్లు సమాచారం. ఈ విషయంపై కార్మికులు ఆందోళన చెందుతున్నారు.

అంగన్‌వాడీ టీచర్ల పనిభారాన్ని తగ్గించాలి


నూతన కమిటీతో దేవేందర్

శంకర్‌పల్లి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ టీచర్ల పనిభారాన్ని తగ్గించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాలింగపురంలో శనివారం శంకర్‌పల్లి సెక్టార్ అంగన్వాడీల కమిటీని ఎన్నుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. ప్రీ ప్రైమరీ పాఠశాలల నిర్వహణ అంగన్వాడీలకే అప్పగించాలన్నారు. శంకర్‌పల్లి సెక్టార్ అధ్యక్షురాలిగా రాధ, కార్యదర్శి యాదమ్మ, కోశాధికారి మంగమ్మ, ఉపాధ్యక్షురాలిగా షఫీనాబేగంలను ఎన్నుకున్నారు.

ప్రజా జీవన ప్రమాణాల పెంపే ప్రభుత్వ ధ్యేయం


లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి, పాల్గొన్న నాయకులు

ఆమనగల్లు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): ప్రజల జీవన ప్రమాణాల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం పథకాలను అమలు చేస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని చెప్పారు. ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాల్లో శనివారం ఎమ్మెల్యే పర్యటించి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో వివిధ మండలాల వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. వారితో నారాయణరెడ్డి మాట్లాడుతూ.. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. గ్రామాలు, తండాలను అభివృద్ధి చేసి ప్రజలకు అన్ని వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వాస్పత్రులను ఆధునికీకరించి మెరుగైన వైద్య సేవలందిస్తున్నట్లు తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల వరకు వైద్య చికిత్సల ఖర్చులను ప్రభుత్వం భరిస్తోందని పేర్కొన్నారు. పేదలకు ఇల్లు కట్టిస్తున్నామని, రేషన్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు. అభివృద్ధిని ఓర్వలేక విపక్షాలు ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బి.కిషన్‌రెడ్డి, సూదిని కొండల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, సురేందర్‌రెడ్డి, అంజన్‌రెడ్డి, సాయిలు, విజయ్, సాయిరెడ్డి పాల్గొన్నారు.

మహేశ్వరంలో బీఆర్ఎస్‌కు తిరుగులేదు


నాగారం బీజేపీ నాయకులకు బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): ప్రజలకిచ్చిన హామీల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, గ్యారెంటీల పేరుతో అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిందని, పాలన చేతగాని రేవంత్‌రెడ్డి పూటకో మాట మాట్లాడుతున్నారని మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి అన్నారు. శనివారం నాగారానికి చెందిన 20 మంది బీజేపీ నాయకులు సబితారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆమె పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి అనంతరం మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు ఉలికి పడితే ఊరుకునేది లేదని, మహేశ్వరంలో వారెన్ని ఎత్తులు వేసినా మహేశ్వరం గడ్డ బీఆర్ఎస్ అడ్డాగానే ఉంటుందన్నారు. ఇక్కడ కాంగ్రెస్‌కు మనుగడ లేదు.. బీఆర్ఎస్‌కు తిరుగులేదన్నారు. అధికారంలో ఎవరైనా ఉండొచ్చు గానీ మహేశ్వరం ఎమ్మెల్యేగా సబితారెడ్డి ఉందనే విషయాన్ని ప్రజలు మరచిపోవద్దన్నారు. ఏ ఆపదొచ్చినా పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉంటానన్నారు. తుక్కుగూడ కేంద్రంగా కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌ను అణచివేయాలని చూస్తున్నారని, అలాంటి వారు సబితారెడ్డిని ఏమీ చేయలేరన్నారు. కార్యక్రమంలో మహేశ్వరం బీఆర్ఎస్ పాండుయాదవ్, లింగం, దయ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ రేంజర్ రవి సేవలు మరువలేనివి


డిప్యూటీ రేంజర్ రవి దంపతులను సన్మానిస్తున్న డీఎఫ్‌వో, రేంజర్లు

తాండూరు రూరల్, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): అటవీ శాఖలో డిప్యూటీ రేంజ్ అధికారిగా రసకపురం రవి 34ఏళ్లు అందించిన సేవలు మరువలేనివని జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్ అన్నారు. శనివారం రవి రిటైర్ అయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి డీఎఫ్‌వో ముఖ్య అతిథిగా హాజరై రవిని రేంజర్లు, బీట్ అధికారులతో కలిసి సన్మానించారు. రవి 1991లో వికారాబాద్ ఫారెస్ట్ రేంజ్‌లో బీట్ అధికారి నియామకమై సేవలందించారని పేర్కొన్నారు. అటవీ అభివృద్ధి, ఫారెస్ట్ రక్షణ, మొక్కల పెంపకంపై దృష్టి సారించారన్నారు. అటవీ భూముల పరిరక్షణకు కృషిచేశారని తెలిపారు. అడాల్‌పూర్ సెక్షన్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టి ప్రస్తుతం రేంజ్ ఆఫీసర్‌గా ఉద్యోగ విరమణ చెందారని కొనియాడారు. కార్యక్రమంలో అటవీ రేంజ్ అధికారులు శ్రీదేవిసరస్వతి, రాజేందర్, శ్యాంసుందర్, సబిత, జూనియర్ ఫారెస్ట్ స్టాఫ్ అసోసియేషన్ తెలంగాణ అధ్యక్షుడు నాగేంద్రబాబు, సెక్షన్ అధికారులు స్వప్న, పీర్యానాయక్, బీట్ అధికారి మల్లయ్య, రిటైర్డ్ డిప్యూటీ రేంజర్ తాజుద్దీన్, రవి కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు శాఖకు మురళీధర్, వీరన్నల సేవలు ఆదర్శప్రాయం

వికారాబాద్: మురళీధర్, వీరన్న సేవలు పోలీస్ శాఖకు ఆదర్శప్రాయమైనవని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి అన్నారు. దశాబ్దాల పాటు పోలీస్ శాఖకు సేవలందించిన అదనపు ఎస్పీ పి.వి.మురళీధర్, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ బి.వీరన్నలు శనివారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో వారికి వీడ్కోలు సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసులంటే ప్రజలకు భరోసా కల్పించేలా వారు విధులు నిర్వర్తించారన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఎస్ఐ ర్యాంక్ నుంచి అదనపు ఎస్పీగా ఎదిగి 38 సంవత్సరాలు సేవలందించిన మురళీధర్ తన సహచరుల సహకారాన్ని గుర్తుచేసుకుంటూ.. ప్రజలకు సేవ చేయడం గౌరవం అని అన్నారు. కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరి ఎస్ఐగా 41ఏళ్లు సేవలందించిన వీరన్నను సత్కరించారు. వీడ్కోలు సభలో తాండూర్, వికారాబాద్ పరిగి డీఎస్పీలు బాలకృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, ఏవో జ్యోతిర్మయి, జిల్లా పోలీసు అసోసియేషన్ ప్రెసిడెంట్ అశోక్, డీపీఓ సిబ్బంది, ఇతర అధికారులు, రిటైరైన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మురళీధర్, వీరన్నలకు శాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేశారు.


మురళీధర్, వీరన్నల దంపతులను శాలువాలు కప్పి సత్కరించిన వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి

భూ సర్వే అవగాహనకు శిక్షణ పొందాలి

వికారాబాద్, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): భూ సర్వే ప్రక్రియను సక్రమంగా చేపట్టేందుకు కచ్చితమైన అవగాహన కోసం శిక్షణ పొందాలని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. శనివారం మద్గుల్ చిట్టంపల్లి డీపీఆర్సీలో ఆగస్టు 18 నుంచి రెండో విడత 50రోజుల పని దినాల్లో లైసెన్స్‌డ్ సర్వేయర్లకు శిక్షణనిచ్చే కార్యక్రమానికి అదనపు కలెక్టర్ వచ్చి సూచనలు ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన భూ భారతి చట్టానికి అనుగుణంగా భూముల సర్వేకు శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే నివేదికను అందజేయాలని, అందుకు కచ్చితమైన శిక్షణను పొందాలని తెలిపారు. రెండో విడతలో జిల్లాలో 107మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు శిక్షణ ఇస్తామని తెలిపారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న సర్వేయర్లు సర్వేలు నిర్వహించాల్సి ఉంటుదన్నారు. వివాదాల భూముల జోలికి వెళ్లొద్దని, అలాగే ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్వో మంగీలాల్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ రామిరెడ్డి, సర్వేయర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి



ఆందోళనకారులతో మాట్లాడుతున్న తహసీల్దార్ అయ్యప్ప

యాచారం, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): ఇల్లు లేని పేదలందరికీ ఇంటి స్థలాలిచ్చి ఆదుకోవాలని జిల్లా రైతు సంఘం కార్యదర్శి బి.మధుసూదన్‌రెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి నర్సింహులు ప్రభుత్వాన్ని కోరారు. చింతపట్లలోని రెండెకరాల ప్రభుత్వ భూమిలో పేదలకు ఇంటి జాగలివ్వాలని శనివారం తహసీల్దార్ ఆఫీసు వద్ద ధర్నా చేశారు. వారు మాట్లాడుతూ.. పేదల ఇళ్లకు 2008లో ప్రభుత్వం పట్టాభూమి కొని ఎందుకు పంచడంలేదని ప్రశ్నించారు. ఇంటి జాగ లేక ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని వాపోయారు. స్థలాల కోసం ఓ వ్యక్తి మరణించినా అధికారులు ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. పేదలను గుర్తించి స్థలాలిచ్చేలా చర్యలుతీసుకుంటామని తహసీల్దార్ టి.అయ్యప్ప హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, జంగయ్య, బ్రహ్మయ్య, చందూ, శ్రీను, భాస్కర్, రమేష్, అంజయ్య పాల్గొన్నారు.

న్యాయవాదులకు నిరంతర అభ్యసన అవసరం


కార్యక్రమంలో పాల్గొన్న హైకోర్టు జడ్జి నర్సింగ్‌రావు నందికొండ

శంకర్‌పల్లి, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): న్యాయవాదులకు సమయపాలనతో పాటు నిరంతర అభ్యసన అవసరం అని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి నర్సింగ్‌రావు నందికొండ అన్నారు. దొంతాన్‌పల్లిలోని ఇక్ఫాయ్ లా కాలేజీలో ఎన్‌జే.యశస్వి మెమోరియల్ పదో మూట్ కోర్టు పోటీలకు శుక్రవారం రాత్రి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. న్యాయవాదిగా తన ప్రస్థానం, వృత్తిలో సాధించిన ప్రగతిపై విద్యార్థులతో మాట్లాడారు. న్యాయవాద వృత్తిలో రాణించేందుకు ఏకాగ్రత, నిబద్ధత, నిరంతర అభ్యాసం తప్పనిసరి అని వివరించారు. మూట్ కోర్టు పోటీలతో న్యాయ విద్యార్థుల్లో చట్టాలపై నైపుణ్యాలు, వృత్తి మెలకువలు, వాదనాప్రతిభ, కోర్టుగది అనుభవం కలుగుతాయని చెప్పారు. కార్యక్రమంలో ఇక్ఫాయ్ లాస్కూల్ డైరెక్టర్ రవిశేఖర్‌రాజు, డీన్ ప్రతాప్‌రెడ్డి, మూట్‌కోర్టు కో-ఆర్డినేటర్ హైమవతి తదితరులు పాల్గొన్నారు.

రైతులు సంఘటితం కావాలి


కేశవగూడలో రైతులతో మాట్లాడుతున్న గజేందర్‌గౌడ్

షాబాద్, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి):సమస్యల పరిష్కారానికి రైతులు సంఘటితం కావాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు గడిగె గజేందర్‌గౌడ్ అన్నారు. బలరాముని జయంతిని పురస్కరించుకొని కేశవగూడలో శనివారం సంఘం ఆధ్వర్యంలో రైతు దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. నేడు రైతులు అనేక సమస్యలతో విలవిల్లాడుతున్నారన్నారు. విద్యుత్, రెవెన్యూ, మార్కెటింగ్ సమస్యలు వేధిస్తున్నాయని చెప్పారు. విద్యుత్ శాఖ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించక రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. పంటల మార్కెటింగ్‌కు అవస్థలు పడుతున్నారని తెలిపారు. పార్టీలకు అతీతంగా రైతులు ఏకం కావాలని సూచించారు. పొలం దున్ని పంటలు పండించి అందరి ఆకలి తీర్చిన బలరాముని జయంతి సందర్భంగా ఉత్సవాలను నిర్వహించామని తెలిపారు. నాయకులు సత్యనారాయణరెడ్డి, మల్లయ్య, రైతులు రాజు, చెన్నయ్య, నర్సింహులు, కృష్ణయ్య, శ్రీనివాస్, మల్లేష్, సతీష్, పాల్గొన్నారు.

మలయాళస్వామి ఆశ్రమ ఆస్తులను పరిరక్షించాలి


ఫిర్యాదు ప్రతులను చూపుతున్న బక్కని నర్సింహులు

షాద్‌నగర్ అర్బన్, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్‌లోని శ్రీ మలయాళ స్వామి ఆశ్రమ ఆస్తులను పరిరక్షించాలని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్టు ఆదివారం విలేకరులకు తెలిపారు. ప్రజల్లో దైవభక్తిని పెంపొందిస్తూ, అనాథలకు ఆశ్రయాన్ని ఇవ్వాలనే సంకల్పంతో షాద్‌నగర్‌కు చెందిన పలబట్ల వజ్రలింగం, ఆయన వారసులు మలయాళ స్వామి ఆశ్రమానికి స్థలం ఇచ్చి, ఆశ్రమ అభివృద్ధికి సహకారం అందించారని తెలిపారు. ఆశ్రమానికి ఫరూఖ్‌నగర్ మండలం చించోడ్‌లో సర్వే నంబర్లు 987, 988లలో 5.34 ఎకరాలు, అలాగే నందిగామలో సర్వే నంబరు 1603, 1607లలో 5ఎకరాలను దానం చేశారని తెలిపారు. ఫరూఖ్‌నగర్‌లో 540గజాల స్థలాన్ని సైతం దాతలు ఇచ్చారని చెప్పారు. ఈ ఆస్తులను ఆశ్రమ నిర్వాహకుడు దయానంద స్వామి అక్రమ రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నాడని ఆరోపించారు. ఆశ్రమాన్ని సైతం తన పేరిట మార్చుకునే యత్నం చేస్తున్నాడని పేర్కొన్నారు. ఈ ఆశ్రమ ఆస్తులపై సమగ్ర విచారణ చేసి, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని నర్సింహులు కోరారు. ఫిర్యాదు ప్రతులను షాద్‌నగర్ ఆర్డీవో, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, షాద్‌నగర్ సీఐకి అందజేసినట్టు ఆయన వివరించారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ


నరేందర్ రెడ్డిని సన్మానిస్తున్న డీసీపీ రాజేశ్

షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి):సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ, శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని శంషాబాద్ డీసీపీ రాజేశ్ తెలిపారు. ఫరూఖ్‌నగర్ మండలం కాంసాన్‌పల్లిలో మాజీ వైస్ ఎంపీపీ బసిరెడ్డి నరేందర్‌రెడ్డి సొంత డబ్బు రూ.3.5లక్షలతో ఏర్పాటు చేసిన 32 సీసీ కెమెరాలను శనివారం డీసీపీ ప్రారంభించారు. గ్రామంలో 32సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని.. నరేందర్‌రెడ్డిని సన్మానించారు. ఏసీపీ లక్ష్మీనారాయణ, ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి


సమస్యను వివరిస్తున్న చంద్రారెడ్డి

కీసర రూరల్, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): రోడ్డు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని(హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(హెచ్ఎండీసీఎల్) ఎస్ఈ శ్రీనివాస్ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. రాంపల్లి చౌరస్తా నుంచి యంనంపేట్ వరకు చేపట్టిన రోడ్డు పనుల జాప్యంపై మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, తదితరులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. సీఎస్ ఆదేశాలతో శనివారం ఎస్ఈ నాగారంలో రోడ్డు పనులను పరిశీలించారు. రోడ్డు పనులు ఆలస్యంపై కాంట్రాక్టర్‌పై అసహనాన్ని వ్యక్తం చేశారు. ఆయనతో చంద్రారెడ్డి, బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

ప్రీ ప్రైమరీ తరగతులకు ఇన్‌స్ట్రక్టర్లు

- చిన్నారుల బాగోగులు చూసేందుకు ఆయాలు
- నియామకాలకు నోటిఫికేషన్ జారీ
- జిల్లాలో 33 పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు
- పాఠశాలలున్న గ్రామస్థులకు ప్రాధాన్యం
- సెప్టెంబరు 9 వరకు దరఖాస్తులకు అవకాశం

వికారాబాద్, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో ఎంపిక చేసిన ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతుల బోధనకు ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాల నియామకానికి నోటిఫికేషన్ విడుదలైంది. ప్రీ ప్రైమరీ తరగతులు నిర్వహించే 33 పాఠశాలల్లో వారిని నియమించనున్నారు. ఒక్కో పాఠశాలలో ఒక్కో ఇన్‌స్ట్రక్టర్, ఆయాలను నియమించనున్నారు. ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు కనీస అర్హత ఇంటర్ లేదా సమాన విద్యార్హతను నిర్ణయించారు. ఇంటర్‌తో పాటు శిశు విద్య లేదా ప్రైమరీ విద్యా బోధనలో అనుభవమున్న వారికి ప్రాధాన్యం ఇస్తారు. ఆయా పోస్టులకు కనీస అర్హత ఏడవ తరగతి ఉత్తీర్ణత ఉండాలని నిర్ణయించారు. 18 నుంచి 44సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉన్న వారే అర్హులు. ఇన్‌స్ట్రక్టర్లు, ఆయా పోస్టుల దరఖాస్తు చేసే అభ్యర్థులు తప్పనిసరిగా అదే గ్రామానికి చెందిన వారై ఉండాలి.. ప్రీ ప్రైమరీ పాఠశాల ఉన్న గ్రామ వాసిగా ధ్రువీకరించుకునేందుకు నివాస పత్రం జతపర్చాలి. ఎంపికైన ఇన్‌స్ట్రక్టర్లకు ప్రీప్రైమరీ తరగతుల బోధనపై శిక్షణ ఇవ్వనున్నారు. ఇదిలా ఉంటే, ఎంపికైన ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాలకు ఒక విద్యా సంవత్సరంలో పది నెలల గౌరవ వేతనం చెల్లిస్తారు. ప్రీ ప్రైమరీ తరగతుల బోధన ఇన్‌స్ట్రక్టర్లు, చిన్నారుల ఆలన ఆయాలు చూసుకోవాలి. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ విద్యార్హతలు, నివాస ధ్రువపత్రాలతో సెప్టెంబరు ఒకటి నుంచి తొమ్మిదో తేదీ వరకు కలెక్టరేట్‌లోని డీఈవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని డీఈవో రేణుకాదేవి తెలిపారు.

ప్రీప్రైమరీ పాఠశాలలు ఇవే

జిల్లాలో 33 ప్రీప్రైమరీ పాఠశాలలను ఎంపిక చేయగా, అక్కడ ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాల పోస్టుల భర్తీకి అధికారులు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. షాపూర్, అల్లాపూర్, ఐనాపూర్, ఓగీపూర్, పొల్కంపల్లి, సంగెంకుర్దు, పిల్లిగుండ్ల, బస్వాపూర్, రాంరెడ్డిపల్లి, చక్రంపల్లి, గౌరారం, నవాంద్గి, ఐలాబాద్ తండా, కట్టే పహాడ్ తండా, రంగాపూర్, దామర్‌చెడ్, చెన్నారం, చెంగేష్‌పూర్, కస్నాన్‌కాల్వ, లచ్చియానాయక్ తండా, సయ్యద్ మల్కాపూర్,అన్నసాగర్, ఖుదావందాపూర్, దోర్నాల్, రావులపల్లి, సాలిండాపూర్, మల్లికార్జునగిరి, మల్లెమోనిగూడ, ఎన్కేపల్లి, టక్రియానాయక్ తండా, నజఖాన్‌పల్లి, ఏకేతండా, కేశవపల్లి.

అర్హులు దరఖాస్తు చేసుకోవాలి


ఎంపిక చేసిన ప్రైమరీ స్కూళ్లలో ప్రీ ప్రైమరీ తరగతుల బోధనకు ఇన్‌స్ట్రక్టర్, పిల్లల బాగోగులు చూసుకునేందుకు ఆయా పోస్టులకు అర్హులు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాం. పాఠశాల ఉన్న గ్రామాల వారికి ప్రాధాన్యం. అభ్యర్థులు లేకుంటే హ్యాబిటేషన్/పక్క గ్రామాల వారికి అవకాశం. జిల్లా కమిటీ ఎంపిక చేస్తుంది.

- జి.రేణుకాదేవి, డీఈవో, వికారాబాద్

బయటపడుతున్న
ఫోర్జరీ అక్రమాలు

- దొంగ సంతకాలతో డబ్బు డ్రా
- బెంబేలెత్తుతున్న డ్వాక్రా మహిళలు
- యాచారం ఎస్‌బీఐలో డబ్బు విత్‌డ్రా
- బుక్ కీపర్ల హస్తముందని ఆరోపణలు
- విచారణ చేస్తున్న అధికారులు



యాచారం, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని చౌదర్‌పల్లి, మల్కీజ్‌గూడ గ్రామాల్లో డ్వాక్రాసంఘాల్లో ఫోర్జరీ సంతకాలతో డబ్బు డ్రా చేయడంతో యాచారం ఎస్‌బీఐ అధికారుల తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. డ్వాక్రా మహిళలకు రుణాలివ్వాలిచ్చే సూక్ష్మ జీవనోపాధుల ప్రణాళిక యాప్‌లో సంఘాల సభ్యుల వివరాలు అప్‌లోడ్ చేయాలి. ఆ తరువాత ఆయా సీసీలకు సమాచారమందుతుంది. సీసీలు ప్రతిపాదనలు ఏపీఎంకు పంపిన తరువాత మహిళలను రుణం ఎందుకోసం తీసుకుంటున్నారు? అనే దానిపై సీసీ, ఏపీఎంలు విచారణ చేసి సహేతుక కారణం ఉంటే సంఘం సభ్యులకు రుణం ఇవ్వాలని బ్యాంక్ అధికారులకు సూచిస్తే బ్యాంకు రుణం మంజూరవుతుంది. అయితే ఇవేమీ లేకుండానే చౌదర్‌పల్లి, మల్కీజ్‌గూడ డ్వాక్రా సంఘాల సభ్యుల దొంగ సంతకాలతో నిధులు డ్రాచేశారు. నెలల వ్యవధిలో రెండు గ్రామాల డ్వాక్రా సంఘాల పేరిట నిధులు డ్రాచేయడంతో మహిళలు ఆందోళన చెందుతున్నారు. తాము అప్పు తీసుకోకున్నా తీసుకున్నట్టు రికార్డుల్లో చూపుతున్నారని చెబుతున్నారు. చౌదర్‌పల్లిలో డీఫాల్ట్ అయిన సంఘం పేరిట సైతం రూ.20లక్షలు డ్రా చేయడంతో డీఆర్‌డీఏ అధికారులు విస్తుపోయారు. ఈ గ్రామంలో డ్వాక్రా మెంబర్ సొలేటి పద్మ ఖాతాలో రూ.30వేలు డ్రాచేశారని బ్యాంకు అధికారులకు తెలిపారు. చౌదర్‌పల్లిలో ఎస్‌హెచ్‌జీల్లో జరిగిన అక్రమాలపై అధికారులు విచారణ చేస్తున్నకొద్దీ అక్రమాలు వెలుగుచూస్తున్నాయి. మహిళల దొంగ సంతకాలతో డబ్బు డ్రా చేసిన అక్రమాలు బయటపడుతున్నాయి. దీంతో బ్యాంకు, డీఆర్‌డీఏ అధికారులు విస్తుపోతున్నారు. 2023 నుంచి ఫోర్జరీ సంతకాలతో డబ్బు డ్రా చేసినట్టు విచారణలో తేలుతోంది. మండలంలోని 24 పంచాయతీల్లో 43గ్రామ సమాఖ్యలు, 1,224 స్వయం సహాయక సంఘాలున్నాయి. అయితే కార్యకలాపాలన్నీ బుక్ కీపర్లే చూస్తూ మహిళలను నమ్మించి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. బుక్ కీపర్ల మాయతోనే ఫోర్జరీ సంతకాలతో డబ్బు డ్రా చేశారని బ్యాంక్ అధికారులు సైతం అనుమానిస్తున్నారు.

బ్యాంక్ మేనేజర్ పాత్రపై విచారణ

రెండు గ్రామాల్లో ఫోర్జరీ సంతకాలతో డబ్బు డ్రా చేసిన వైనంపై ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ సంజయ్ కుమార్ ఇటీవల యాచారం బ్రాంచ్‌లో విచారణ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా డబ్బు డ్రా చేసేందుకు ఎవరు సహకరించారనేదానిపై పరిశీలించారు. అక్రమాల్లో బ్యాంక్ అధికారుల పాత్రపై విచారణ చేస్తున్నట్టు ఆర్ఎం వెల్లడించారు. ఈ అక్రమాల నేపథ్యంలో మండలంలోని వివిధ గ్రామాల సీసీలను ఇతర మండలాలకు బదిలీకి డీఆర్‌డీఏ అధికారులు రంగం సిద్ధం చేశారు. అక్రమాల్లో బుక్‌కీపర్ల పాత్ర ఉందని మహిళలంటున్నారు. ఈ నేపథ్యంలో వారిని పక్కన పెట్టేందుకు నిర్ణయించినట్టు తెలుస్తోంది.

బాధ్యులందరిపై క్రిమినల్ కేసులు


ఈ కుంభకోణాలకు బాధ్యులైన బుక్ కీపర్లపై, బ్యాంక్ అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం. సీసీల బదిలీ కోసం కౌన్సిలింగ్ తీసుకుంటున్నాం. జిల్లాలో ఇక నుంచి మరెక్కడ ఇలాంటి మోసాలకు తావు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. డ్వాక్రా మహిళలు కూడా తరచూ వారి అకౌంట్లు, లావాదేవీలపై బ్యాంకులో తనిఖీ చేయించుకోవాలి.

- శ్రీలత, డీఆర్‌డీవో పీడీ

సౌకర్యాలు పొందుతూ అసెంబ్లీకి రాని కేసీఆర్

- పీసీసీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్


మిద్దెల జితేందర్‌ను సన్మానిస్తున్న మండ్లీ రాములు, కానుగు దశరథ్ తదితరులు

ఆమనగల్లు, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి):ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ ప్రభుత్వం ద్వారా వేతనం, ఇతర సౌకర్యాలు పొందుతూ ఫామ్‌హౌజ్‌కే పరిమితమయ్యారని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ అన్నారు. అసెంబ్లీకొచ్చి రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన కేసీఆర్ తన బాధ్యతలను విస్మరించారని ఆరోపించారు. ఆమనగల్లులో శనివారం జితేందర్ పర్యటించారు. కాంగ్రెస్ జిల్లా నాయకుడు మండ్లీ రాములు కార్యాలయంలో ఆయన స్థానిక నాయకులతో సమావేశమయ్యారు. కానుగుల దశరథం, రాములు, ఆమనగల్లు ఏఎంసీ వైస్‌చైర్మన్ గుర్రం కేశవులు జితేందర్‌ను సత్కరించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ రూ.లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోపిడీ చేసిందన్నారు. కేసీఆర్ కుటుంబ దుర్మార్గాలు, అవినీతి వెలుగు చూస్తుండడంతో కేసీఆర్ ముఖం చాటేసి ఫామ్‌హౌజ్‌కే పరిమితమయ్యారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో వేల కోట్ల అవినీతి జరిగిందని పీసీ ఘోష్ కమిషన్ నివేదికిచ్చిందని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులకు దమ్ముంటే అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ ఆర్థిక విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషిచేస్తుంటే బీఆర్ఎస్ నేతలు అడ్డుకునే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ సోపానాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున ప్రజలు ఈ పార్టీ అభ్యర్థులనే గెలిపిస్తే ఆశించిన విధంగా అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఎన్నికలేవైనా కాంగ్రెస్‌దే విజయమన్నారు. సమావేశంలో సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి సురేందర్, జిల్లాధ్యక్షులు మిద్దెల మల్లేశ్, సురేశ్‌బాబు, రాష్ట్ర నాయకుడు ఎం.దాస్, శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా/మండల నాయకులు వస్పుల మానయ్య, శ్రీనునాయక్, అంజ్యానాయక్, రాఘవేందర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

వైద్య సేవల్లో ఆదర్శం..
డాక్టర్ ఖోలేసాబ్

(ఐదో పేజీ తరువాయి)


1974లో వేసక్టమీ ఆపరేషన్లకు పురుషులను క్యూలో కూర్చొబెట్టిన డాక్టర్ ఖోలే

ఆయన తండ్రి మృతి చెందాడు. తల్లికి వస్తున్న పెన్షన్‌తో పుస్తకాలు కొనుగోలు చేసి కష్టించి వైద్య విద్యను పూర్తిచేశా రు. ముగ్గురు సోదరులు, ఒక సోదరి ఉండగా, వృత్తి పరంగా అందరూ ఉద్యోగులే. తాండూరులో ఎక్కువ కాలం వైద్య సేవలు చేసినందుకు ఆయన హైదరాబాద్‌ను మరిచిపోయి తాండూరుతో విడరాని బంధం ఏర్పడి ఇక్కడే స్థిరపడిపోయారు. తన కుటుంబం హైదరాబాద్‌కు వచ్చి విశ్రాంతి తీసుకోవాలని కోరినా అందుకు ఆయన తిరస్కరించారు.

సర్జరీలు.. అవార్డులు

అప్పట్లో తాండూరులో ఒకరిద్దరు మాత్రమే సర్జన్లు ఉండేవారు. అందులో డాక్టర్ ఖోలే ఒకరు. ప్రభుత్వ ఆస్పత్రిలో లక్ష్యాలకు మించి కు.ని, అరకొర సిబ్బందితోనే మేజర్ ఆపరేషన్లు చేసి బెస్ట్ డాక్టర్‌గా పేరు గడించారు. 1976లో ముఖ్యమంత్రి జలగం వెంగళరావు చేతుల మీదుగా హ్యాపీ హోం పేరిట అవార్డు, డైరెక్టరేట్ యూత్ సర్వీసెస్ అవార్డు అందుకున్నారు. ఔట్ పేషెంట్ పోస్టుమార్టం, ఎంఎల్‌సీ, ప్రసూతీ వైద్యం, సర్జరీ కేసులు ఖోలే ఒక్కరే చూసుకునే వారు.

200 పడకల ఆస్పత్రి కోసం విశేష కృషి

తాండూరులో 30పడకల సివిల్ ఆస్పత్రి ఉన్న సమయంలో అప్పటి ఎమ్మెల్యే మాణిక్‌రావు ద్వారా ఆస్పత్రికి అంబులెన్స్, ఫోన్ సౌకర్యం వంటివి కల్పించుకోగలిగారు. తర్వాత ఎమ్మెల్యే మహేందర్‌రెడ్డి ద్వారా 200పడకల ఆస్పత్రిని సాధించుకునేందుకు డాక్టర్ ఖోలే ప్రయత్నాలు చేశారు. ఆస్పత్రి ప్రారంభం సమయానికి ఖోలే ఉద్యోగ విరమణ పొందారు. ఇప్పటికీ తనకు 90ఏళ్ల వయస్సున్నా తుదిశ్వాస వరకు వైద్య సేవలందిస్తానని డాక్టర్ ఖోలే చెబుతున్నారు. ప్రజలు ఖోలే దగ్గరికి వెళ్లి వైద్య సేవలు పొందుతుండడం విశేషం.

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి


ప్రొఫెసర్ సురేష్‌కుమార్‌ను సత్కరిస్తున్న కళాశాల వైస్‌చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకొని ఉన్నత స్థానాలకు చేరాలని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ సురేష్‌కుమార్ లోఖండే అన్నారు. ఘనాపూర్‌లోని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం 'ప్రారంభ్ 2025' పేరిట ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. బీటెక్ ఫస్టియర్ నుంచే లక్ష్యాలను ఎంచుకొని చదవాలన్నారు. అనంతరం కళాశాల చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ప్రశాంత్‌రెడ్డిలు అతిథులను సత్కరించారు. కార్యక్రమంలో కాలేజీ స్ట్రాటజీ డైరెక్టర్ కె.దివ్యశ్రీ, డైరెక్టర్ సుధీర్‌ప్రేమ్‌కుమార్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

తల్లిని చంపాడని వ్యక్తిపై కత్తితో దాడి

దౌల్తాబాద్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): తల్లిని చంపిన వ్యక్తిపై కొడుకు కత్తితో దాడి చేసిన ఘటన దౌల్తాబాద్ మండలంలో జరిగింది. ఈర్లపల్లికి చెందిన లోడుగు భీములు పదేళ్ల కింద తన తల్లిని అదే గ్రామానికి చెందిన బాబు చంపాడని కక్ష పెంచుకున్నాడు. అతడిని హతమార్చాలని పథకం ప్రకారం కొద్ది రోజులుగా బాబుతో సన్నిహితంగా ఉంటున్నాడు. శనివారం బాబుకు మద్యం తాగించి కత్తితో పొడిచాడు. స్థానికుల సమాచారంతో చేరుకున్న ఎస్సై రాజ్‌కుమార్ బాబునుమొదట కోస్గి, అనంతరం మహబూబ్‌నగర్ ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని శనివారం రాత్రి కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి పరిశీలించారు.

యూరియాపై కాంగ్రెస్‌ను నిందించడం సిగ్గుచేటు


విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ధారూరు, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): సరిపడా యూరియాను సరఫరా చేయని కేంద్ర ప్రభుత్వాన్ని నిందించకుండా మాజీ ఎమ్మెల్యే ఆనంద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిందించటం సిగ్గుచేటని కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మాన్‌సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయబాస్కర్‌రెడ్డి, ఇతర నాయకులతో శనివారం ధారూరులో మాట్లాడారు. యూరియా కొరతకు కారణమైన బీజేపీ పాలకులను వదిలేసి కాంగ్రెస్‌పై ఆనంద్ నిందలేయడం సరికాదని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు కుమ్మక్కై కాంగ్రెస్‌ను బద్నాం చేసేందుకు నాటకాలు ఆడుతున్నారన్నారు. బీఆర్ఎస్‌కు రైతులపై ప్రేమ ఉంటే కేంద్రంతో పోరాడాలని హితవు పలికారు. నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో స్పీకర్ ప్రసాద్‌కుమార్ అభివృద్ధి పనులు చేస్తుంటే ఓర్వలేక ఆనంద్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. దోర్నాల వంతెన దాటుతూ రైతులు చనిపోతే వంతెన నిర్మాణంపై స్పందించని ఆనంద్ రైతుల గురించి మాట్లాడటం శోచనీయమన్నారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ పి.రాములు, నాయకులు బుజ్జయ్యగౌడ్, గప్పార్, రవి, సత్యనారాయణగౌడ్, లాల్, ఇబ్రాహీం పాల్గొన్నారు.

పెన్షన్ల పెంపులో సీఎం విఫలం


సమావేశంలో మాట్లాడుతున్న బాబు

కందుకూరు, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): గత ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకిచ్చిన హామీ మేరకు పెన్షన్లు పెంచడంలో విఫలం అయ్యారని ఎంఎస్‌పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రావుగళ్ల బాబు అన్నారు. శనివారం కందుకూరులో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మల్లెపల్లి క్రిష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపర్చిన ఒక్క హామీనీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిస్థాయిలో నెరవేర్చలేదన్నారు. వృద్ధులు, వితంతువులకు పెన్షన్‌ను 4వేలకు పెంచుతామని, దివ్యాంగులకు 6వేలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్నా ఒక్క రూపాయి కూడా పెంచలేదన్నారు. కొత్త పింఛన్లు మంజూరు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలను ఎండగట్టేందుకే సెప్టెంబరు 8న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద క్రిష్ణ మాదిగ కందుకూరు పట్టణానికి రానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు బక్కని రవి, మస్కు బాబు, మంద సాయిలు, పొట్ట కుమార్, మంద నరసింహ, జి.జంగయ్య, వై.జంగయ్య, ఎర్ర గణేష్, కత్తుల వెంకటేశ్, డాక్టర్ జంగయ్య, అర్జున్, బిక్షపతి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటికకు భూమి కేటాయించొద్దు


ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

కొత్తూర్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): కొడిచర్లతండా పంచాయతీలోని సర్వే నంబర్ 198లోని ప్రభుత్వ భూమిని క్రిస్టియన్ శ్మశానవాటికకు కేటాయించవద్దని కొడిచర్ల మాజీ ఎంపీటీసీ బి.రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్, ఆర్డీవో ఎస్ఆర్ సరిత, కొత్తూర్ తహసీల్దార్ రవీందర్‌రెడ్డిలకు శనివారం వినతిపత్రాలందజేశారు. శ్మశాన వాటిక ఏర్పాటుకు చేస్తున్న సర్వేను ఉపసంహరించుకోవాలని కోరారు. కొడిచర్ల తండా పంచాయతీకి భవనం లేదని, అక్కడ పంచాయతీ భవనాన్ని కట్టాలిగానీ, శ్మశనవాటికకు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. శ్మశనవాటిక ఏర్పాటు కాకుండా, పంచాయతీ భవనానికి భూమి కేటాయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ప్రభుత్వ పాఠశాలలు
మరింత బలోపేతం

కందుకూరు, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం సర్కారు పాఠశాలలను మరింత బలోపేతం చేసేలా కార్యాచరణ రూపొందిస్తోందని, అందులో భాగంగానే మండలంలోని ఐదు పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతుల ప్రారంభిస్తామని ఎంఈవో హెచ్.నరసింహ శనివారం తెలిపారు. మాదాపురం, జైత్వారం, ప్రాథమికోన్నత పాఠశాలలు, మాన్యగూడ, ఉట్లపల్లి, లేమూరు ఉన్నత పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభిస్తామని తెలిపారు. ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాలను నియమిస్తామని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఆదివారం నుంచి సెప్టెంబరు 6వ తేదీ వరకు మండల విద్యాధికారి కార్యలయంలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

మొయినాబాద్: కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభిస్తామని ఎంఈవో మల్లయ్య తెలిపారు. శ్రీరాంనగర్, నాగిరెడ్డిగూడ, కేతిరెడ్డిపల్లి, తోల్కట్ట, పెద్దమంగళారం, వీరన్నపేట్ పాఠశాలల్లో వీటిని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. నాలుగేళ్ల పైబడిన పిల్లలు ఈ ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో అడ్మిషన్ పొందుతారని తెలిపారు. ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టులకు అర్హతున్న గ్రామస్తులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

మట్టి మాయం

(ఐదో పేజీ తరువాయి)



ప్రభుత్వ భూముల్లో అక్రమ తవ్వకాలు

భూముల్లో తవ్వుకున్నోళ్లకు తవ్వుకున్నంత మట్టి అనే విధంగా దందా సాగుతున్నది. పరిగి మండలం యాబాజీగూడ, నజీరాబాద్, బసిరెడ్డిపల్లి, రంగాపూర్, నజీరాబాద్ తండా, ఇబ్రహింపూర్, రంగంపల్లి, తుంకులగడ్డ, సుల్తాన్‌పూర్, జాఫర్‌పల్లి, సయ్యద్‌మల్కాపూర్, ఖుదావంద్‌పూర్, రాఘవాపూర్‌లలో అక్రమ తవ్వకాలు జరుపుతున్నారు.

మట్టి దందాల్లో అందరి పాత్ర!

పరిగి ప్రాంతంలో మట్టిదందా ప్రధాన రాజకీయ పార్టీల నాయకుల పాత్ర ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ మట్టి అక్రమ దందా పంచాయితీలు పోలీసుల వద్దనే జరుగుతున్నాయంటే ఏ స్థాయిలో దందా నడుస్తుందో అర్థమవుతున్నది. అక్రమంగా మట్టి తవ్వకాలను అధికార పార్టీ నాయకులే నడిపిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. మట్టి వ్యాపారులు ఇచ్చే డబ్బులతో అధికారులు చూసీనడనట్లుగా వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు. వ్యాపారంలో ఒకరంటే ఒకరికి గిట్టని వారు అధికారులకు పరస్పరంగా ఫిర్యాదులు చేసుకుంటున్నారు. ఆ తర్వాత తిరిగి సెటిల్‌మెంట్లు చేసుకుంటున్నారు. మట్టి దందా పంచాయితీలను ప్రభుత్వ కార్యాలయాల్లోనే సెటిల్ చేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

నిమజ్జనాలు షురూ

వికారాబాద్, మేడ్చల్ జిల్లాల్లో వినాయక నవరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. మండపాల్లో గణనాథుడు పూజలందుకుంటున్నాడు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. పలు గ్రామాల్లో మూడో రోజు శనివారం వినాయక నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



కీసర రూరల్: రాంపల్లి పెద్దచెరువులో గణపతి విగ్రహాలను నిమజ్జనం చేస్తున్న కార్మికులు



ఘట్‌కేసర్ రూరల్: ఏదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువులో క్రేన్ సాయంతో గణపయ్య నిమజ్జనం



దోమ: గణనాథుడి పూజలో తహసీల్దార్ గోవిందమ్మ



కులకచర్ల: ముజాహిద్‌పూర్‌లో గణనాథుడి పూజల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు



కోట్‌పల్లి: బుగ్గాపురంలో తహసీల్దార్ శ్రీనివాస్ పూజలు



ఘట్‌కేసర్: అన్నోజిగూడలో అన్నదానం ప్రారంభిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డి

తాండూరు: ధన్‌గర్ గల్లిలో అన్నదానం చేస్తున్న రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్‌పటేల్





మేడ్చల్ టౌన్: వినాయక మండపంలో పూజలు నిర్వహిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

బాలికల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి: డీఎస్పీ



సదస్సులో మాట్లాడుతున్న డీఎస్పీ బాలకృష్ణారెడ్డి

యాలాల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): బాలికలు తమ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి అన్నారు. తాండూరు మైనార్టీ బాలికల పాఠశాలలో శనివారం తాండూరు లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ.. బాల్య వివాహాలు చేసినా పోలీసులకు, చైల్డ్‌లైన్ సిబ్బందికి సమాచారం అందించాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా వేధింపులకు గురిచేస్తే షీటీంను సంప్రదించాలని సూచించారు. ప్యానల్ న్యాయవాదులు జిలాని, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చట్టం దృష్టిలో అందరూ సమానులే అని అన్నారు. కార్యక్రమంలో తాండూరు సబ్‌డివిజన్ షీటీం ఇన్‌చార్జి శేఖర్ న్యాయవాది మల్లేష్ యాదవ్, కోర్టుసిబ్బంది ప్రేమ్‌కుమార్, ప్రిన్సిపాల్ స్వాతి పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత



ఎల్‌వోసీని అందజేస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

ధారూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): చికిత్స నిమిత్తం రూ.2.50లక్షల ఎల్‌వోసీని స్పీకర్ ప్రసాద్‌కుమార్ లబ్ధిదారుడి కుటుంబసభ్యులకు హైదరాబాద్‌లోని తన నివాసంలో శనివారం అందజేశారు. ధారూరుకు చెందిన తాహెరాబేగం అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతోంది. ఆమె చికిత్స ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి రూ.2.50లక్షల ఎల్‌వోసీ మంజూరు చేసింది. ఈ ఎల్‌వోసీని లబ్ధిదారు కుటుంబసభ్యులకు స్పీకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహ్మద్ బాబాఖాన్ పాల్గొన్నారు.


నూతన కమిటీ ఎన్నిక



జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పీటీఏ కమిటీ

కీసర, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ పబిక్ స్కూల్‌లో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ సంతోష్ కూమార్ ఆధ్వర్యంలో 2025-2026 సంవత్సరానికి సంబంధించి పేరేంట్స్, టీచర్స్ అసోసియేషన్(పీటీఏ) శనివారం పాఠశాలలో ఏర్పాటు చేశారు. కమిటీలోని సభ్యులు సంవత్సరం పాటు ఆయా కమిటీల్లో ప్రతినిధులుగా, సభ్యులుగా కొనసాగుతారని ఆయన తెలిపారు.

ఆకట్టుకున్న టీఎల్‌ఎం మేళా



విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎంఈవో

దుద్యాల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించిన టీఎల్‌ఎం మేళా ఆకట్టుకుంది. పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు వివిధ సబ్జెక్టులపై తయారు చేసిన కృత్యాలను మేళాలలో ప్రదర్శించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎంఈవో విజయరామారావు ప్రశాంస పత్రాలు అందించి అభినందించారు.

వ్యవస్థలను రక్షించాలి



వర్క్‌షాప్‌లో అధ్యాపకులు, విద్యార్థులు

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): వ్యవస్థలను బాధ్యతాయుతంగా రక్షించాలని సైబర్ సెక్యూరిటీ ప్రొఫెషనల్ నవీన్‌కుమార్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ, వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో శనివారం జరిగిన స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్ హ్యాక్ ఎథిక్స్ వర్క్‌షాప్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సైబర్‌నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేటి డిజిటల్ యుగంలో వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్‌లు ప్రొఫెసర్ విజయ్‌కుమార్, విష్ణుమూర్తి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు

లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు ఎన్నికల స్టంటే

● పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి



మాట్లాడుతున్న పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు ఎన్నికల స్టంటేనని పరిగి మాజీ ఎమ్మెల్యే కె.మహేశ్‌రెడ్డి విమర్శించారు. పరిగిలోని తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే ఏదోఒకటి తెరపైకి తీసుకొస్తోందన్నారు. కేపీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌కు రూ.20 వేల కోట్లు ఖర్చు చేస్తామని ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రకటించడం నమ్మదగ్గ విషయం కాదన్నారు. రంగారెడ్డి-పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు గత ప్రభుత్వ హయాంలోనే 90శాతం పూర్తయిందన్నారు. చివరిఫేజ్ మాత్రమే కొంత జాప్యం జరిగిందన్నారు. సీఎంకు చిత్తశుద్ధి ఉంటే నిధులు విడుదల చేసి ఉమ్మడి జిల్లాకు సాగునీరు తీసుకరావాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ది మాటలు తప్పా, చేష్టల ప్రభుత్వం కాదని విమర్శించారు. ఆరు గ్యారంటీల పేరిట 420హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఉచిత బస్సు తప్పా ఏఒక్కటీ కూడా అమలు చేయడం లేదన్నారు. కనీసం రైతులకు యూరియా సరఫరా చేయలని అసమర్ధ ప్రభుత్వమని విమర్శించారు. భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన బీఆర్‌ఎస్ పోరాటం చేస్తుందన్నారు. సమావేశంలో మాజీ ఎంపిపి అరవింద్‌రావు, మాజీ జడ్పీటీసీ మీర్‌మహమూద్‌అలీ, మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్‌లు ఆర్.అంజనేయులు, ఎ.సురేందర్, మాజీ మునిసిపల్ చైర్మన్ ఆశోక్, నాయకులు ఎం.రాజేందర్, బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎస్.భాస్కర్, వారాల రవీంద్ర, ఎదిరె కృష్ణ పాల్గొన్నారు.

లంబాడీలపై అసత్య ప్రచారం చేస్తే ఊరుకోం



మాట్లాడుతున్న గోవింద్‌నాయక్

పరిగి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్‌రావు లంబాడిలపై అసత్య ప్రచారం చేస్తే సహించేదిలేదని లంబాడ హక్కుల పోరాట సమిది రాష్ట్ర కార్యదర్శి గోవింద్‌నాయక్ స్పష్టం చేశారు. పరిగిలోని పాలశీతలీకరణ కేంద్రంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే తెల్లం వెంకట్‌రావు, సోయం బాబురావులు లంబాడిలను గిరిజనులను జాబితా నుంచి తొలగించాలని రిట్ దాఖలు చేశారని, ఇది కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకే జరిగిందా? అని ప్రశ్నించారు. దీనిపై బీజేపీ బీఆర్‌ఎస్ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బంజారా లంబాడీలు సింధూ నాగరికతకాలం నుంచే దేశ మూల నివాసులని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానికి ముందే బ్రిటిష్ వారు బంజారాలను క్రిమినల్ ట్రైబ్స్ జాబితాలో చేర్చారని తెలిపారు. 1931లో నిజాం రాజులు చేసిన కులగణనలో బంజారా, లంబాడీలను గిరిజనుల పట్టికలో చూపించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వినోద్, వీరేందర్, సేవ్యా, శంకర్, చందు, రవీందర్, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై అభ్యంతరాలుంటే తెలపాలి

బషీరాబాద్/మోమిన్‌పేట్/కొడంగల్/యాలాల/ కోట్‌పల్లి/నవాబుపేట, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి) గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించిన ఓటరు జాబితాలపై ఎమైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావలని బషీరాబాద్ ఎంపీడీవో తిరుమలస్వామి సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల మండలాధ్యక్షులు, నాయకులతో శనివారం సమావేశమై ఓటరు జాబితాకు సంబంధించి పలు అంశలపై చర్చించారు. అదేవిధంగా మోమిన్‌పేట్‌లో ఎంపీడీవో విజయలక్ష్మి శనివారం ఎంపీడీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ముసాయిదా ఓటారు జాబితాపై సమావేశం నిర్వహించారు. కొడంగల్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉషశ్రీ వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. యాలాల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీవో యాదయ్య వివిధ రాజకీయ పార్టీ నాయకులతో ఓటరు జాబితాపై సమావేశం నిర్వహించారు. కోట్‌పల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో డానియల్ అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. నవాబుపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అనురాధ ముసాయిదా ఓటరు జాబితాపై సమావేశం నిర్వహించారు.

నానో యూరియా వాడాలి

దోమ, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): రైతులు నానో యూరియా వాడాకాన్ని పెంచుకోవాలని ఏవో ప్రభాకర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని ఫర్టిలైజర్స్ దుకాణాల్లో శనివారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణాల్లో ఎరువులతో పాటు ఇతర గుళికల మందులు లింక్ చేసి అమ్ముతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటివి చేస్తే దుకాణాల లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు. మండలానికి సరిపడే యూరియా వస్తుందని రైతులు అవసరానికి తగినట్లు వాడుకోవాలన్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన



టేకుల్‌కోడ్ శివారులో ఎర్రబారిన పత్తిచేనును పరిశీలిస్తున్న ఏఈవో దేవేందర్

కొడంగల్ రూరల్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంట పొలాల్లో వర్షం నీరు చేరి పత్తి, కంది పంట దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న పంటలను వ్యవసాయ విస్తరణ అధికారి దేవేందర్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. టేకుల్‌కోడ్ గ్రామ శివారులో 12ఎకరాల్లో పత్తి, ఏడెకరాల్లో కంది పంట దెబ్బతిన్నదనిఅంచనా వేస్తూ నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు. దీంతో పాటుగా పంట పొలాల్లో నీరు నిలిచిన పొలాల రైతులకు సలహాలను సూచనలు చేశారు.

తొలగనున్న రైతుల ఇబ్బందులు

బషీరాబాద్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): జీవన్గి కాగ్నానది బ్రిడ్జి రోడ్డులో రైతుల రాకపోకలకు ఇబ్బందులు తొలగనున్నాయి. బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు మధ్య కాల్వతో స్థానిక రైతులు వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు గత కొన్నేళ్లుగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై బషీరాబాద్ ఏఎంసీ చైర్మన్ జి.మాధవరెడ్డి ఇటీవల ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ కాల్వపై నుంచి రాకపోకలకు ఇబ్బందుల తొలగింపునకు చర్యలు తీసుకున్నారు. కాంట్రాక్టర్‌తో ఎమ్మెల్యే మాట్లాడి కాల్వలో పైపులు వేయించి తాత్కాలిక కల్వర్టు నిర్మాణం పనులు చేయిస్తున్నారు. ఒకటి, రెండు రోజుల్లో బ్రిడ్జి రోడ్డులోని కాల్వపై నుంచి స్థానిక రైతుల రాకపోకలకు ఇబ్బందులు తొలగిపోనున్నాయని ఆయన పేర్కొన్నారు.

మొరాయించిన రైల్వేగేటు

● రాకపోకలకు ఇబ్బందులు



బషీరాబాద్, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): బషీరాబాద్(నవాంద్గి) రైల్వేగేటు మొరాయించడంతో శనివారం రాకపోకలు స్తంభించిపోయాయి. సమాచారం అందుకున్న ఆ శాఖ మెకానిక్‌లు గేటు వద్దకు చేరుకుని మరమ్మతు చర్యలు చేపట్టారు. ఈ సమయంలో వాహనాలు పెద్ద సంఖ్యలో ఎక్కడికక్కడ బారులు తీరాయి. ఎట్టకేలకు మరమ్మతు పూర్తి కావడంతో రాకపోకలు కొనసాగాయి.

క్రైం కార్నర్

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వాహనం ఢీకొట్టిన ప్రమాదంలో ఓవ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాచారంకు చెందిన బొడిగే విజయ్‌కుమార్(34) శుక్రవారం రాత్రి పని ముగించుకొని ఇంటికి వెళ్తతుండగా ఘనాపూర్ మసాలా కంపెనీ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అతడికి తీవ్రగాయాలై తలకు బలమైన గాయం కావడంతో స్థానికులు 108వాహనంలో ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ విజయ్‌కుమార్ అర్ధ రాత్రి మృతిచెందాడు. మృతదేహాన్ని అతడి కుటుంబసభ్యులకు అప్పగించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ..

పరిగి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతిచెందిన సంఘటన పరిగి మండలం మాదారంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన శివగళ్ళ పద్మమ్మ(36) భర్త నర్సింహులు గతంలోనే మృతిచెందాడు. కూతురికి పెళ్లి చేయగా పద్మమ్మ గ్రామంలోనే ఒంటరిగా నివాసముంటోంది. అయితే ఆమె గ్రామంలోని కల్లుదుకాణం వద్ద అనుమానాస్పదస్థితిలో మృతిచెందింది. శనివారం పద్మమ్మ మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పద్మమ్మ కుడి కన్నుభాగంలో రక్తగాయాలున్నాయి. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. క్లూస్‌టీంతో ఆధారాలు సేకరించారు. ఈమేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా పద్మమ్మ మృతిపై కల్లుదుకాణం నడిపిస్తున్న వారిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

బ్లాక్‌మెయిల్‌కు పాల్పడిన విలేకరులపై కేసు

మేడ్చల్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): బ్లాక్‌మెయిల్ చేస్తూ వ్యాపారిని ఇబ్బందులు పాలుచేసిన ముగ్గురు విలేకరులపై శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాలుగు నెలల కిందట సిద్దిపేటకు చెందిన వ్యాపారి చాగర్ల శివకుమార్‌కు చెందిన మట్టిలోడ్‌ను లారీలో తరలిస్తుండగా ముగ్గురు విలేకరులు మూడుచింతలపల్లి మండలం అనంతారం గ్రామం వద్ద ఆపి బలవంతంగా రూ.60వేలు వసూలు చేశారు. గత మార్చి 18వ తేదీన తిరిగి శివకుమార్ లారీని అడ్డగించి ఫోన్‌పే ద్వారా 18వేలు వసూలు చేశారు. తరుచూ విలేకరులు పెడుతున్న ఇబ్బందులను తాళలేక శివకుమార్ జూన్ 15న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా కుటుంబసభ్యులు అతడిని నెలరోజుల పాటు ఆస్పత్రిలో చికిత్స చేయించారు. శుక్రవారం నారాయణపూర్ గ్రామం వద్ద ముగ్గురు నిందితులు తిరిగి శివకుమార్ లారీని అడ్డగించి రూ20వేలు డిమాండ్ చేశారు. డబ్బులు ఇవ్వడానికి నిరాకరించటంతో డ్రైవర్‌ను కొట్టి లారీ తాళాలు లాక్కుని అక్రమంగా కేసులు పెడుతామంటూ బెదిరించారు. దీంతో విసుగెత్తిన బాధితుడు శివకుమార్ శామీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేయటంతో ముగ్గురిపై కేసు నమోదు చేసి ఇద్దరిని శనివారం రిమాండ్‌కు తరలించారు.

ఎస్‌బీఐలో చోరీకి విఫలయత్నం



సీసీ కెమెరా ఫుటేజీలో దొంగ

బషీరాబాద్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): బషీరాబాద్‌లోని ఎస్‌బీఐ బ్యాంకులో ఓ దొంగ చొరబడి చోరీకి విఫలయత్నం చేశాడు. ఈ ఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. గుర్తుతెలియని దొంగ అర్ధరాత్రి బ్యాంకు తాళం కొక్కెంను విరగ్గొట్టి లోపాలికి చొరబడ్డాడు. ముఖానికి నిండుగా మాస్కుతో చోరీకి ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో బ్యాంకు తలుపులు యథావిధిగా మూసి పరారయ్యాడు. ఈ దృశ్యాలు సీసీ కెమెరాలో నిక్షిప్తమయ్యాయి. శనివారం ఉదయం బ్యాంకులో పని చేసే ఆఫీస్ సబార్డినెట్ నందబాయి బ్యాంకును శుభ్రం చేసేందుకు వచ్చి చూడగా ప్రధాన ద్వారం తాళం కొక్కెం బ్లేడుతో ధ్వంసం కావడాన్ని గమనించింది. ఈ విషయాన్ని వెంటనే బ్యాంకు అధికార సిబ్బందికి తెలిపింది. సమాచారం అందుకున్న స్థానిక ఎస్‌ఐ నుమాన్‌అలీ, సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. బ్యాంకులోని మెనేజర్ గదిలో కొంత నగదు, విలువైన పత్రాలు ఉండగా ఎలాంటి చోరీ జరగక పోవడంతో ఇటు బ్యాంకు అధికార సిబ్బంది, అటు పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు ఈ ఘటనను సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు ముమ్మరం చేశారు.

గ్యాస్ సిలిండర్లను అధిక ధరలకు ఇస్తున్నారని ఆందోళన

దుద్యాల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): గ్యాస్ సిలిండర్లను అధిక ధరలకు ఇస్తున్నారని మండలంలోని చిలుముల్‌మైలారం గ్రామానికి చెందిన యువకులు, వినియోగదారులు ఆందోళనకు దిగారు. శనివారం గ్రామానికి వచ్చిన గ్యాస్ సిలిండర్ వాహనం ఎదుట ఆందోళన చేశారు. సిలిండర్ ధర రూ.922కు ఇవ్వాల్సి ఉండగా అదనంగా రూ.78 వసూలు చేయడమేంటని ప్రశ్నించారు. విషయం తెలుసుకున్న గ్యాస్‌ఏజెన్సీ నిర్వాహకులు, ఎస్‌ఐ యాదగిరి అక్కడికి చేరుకొని వారిని సముదాయించారు. గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు మాట్లాడుతూ దూరాన్ని బట్టి చార్జీలు వసూలు చేస్తామని తెలిపారు.

కొడంగల్ తహసీల్దార్‌గా దీపక్ శ్యామ్సన్



కలెక్టర్‌కు మొక్కను అందజేస్తున్న తహసీల్దార్

కొడంగల్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): కొడంగల్ నూతన తహసీల్దార్‌గా దీపక్ శ్యామ్సన్ శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో తహసీల్దార్‌గా పనిచేసిన విజయ్‌కుమార్ పూడూరు మండలానికి బదిలీఅయ్యారు. ఆయన స్థానంలో పూడూరు మండల తహసీల్దార్‌గా, కలెక్టరేట్‌లో వివిధ విభాగాల్లో సూపరింటెండెంట్‌గా పనిచేసిన దీపక్ శ్యామ్సన్ కొడంగల్ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. శనివారం జిల్లా కేంద్రంలో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.

పూడూరు తహసీల్దార్‌గా విజయ్‌కుమార్

పూడూరు: పూడూరు తహసీల్దార్‌గా విజయ్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. కొడంగల్ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న విజయ్‌కుమార్‌ను బదిలీపై పూడూరుకు బదిలీపై వచ్చారు. ఇంతకాలం పూడూరు తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన భరత్‌కుమార్ కలెక్టర్ కార్యాలయానికి అటాచ్ చేసినట్లు సమాచారం.

యూరియా కొరతను నివారించాలి

పరిగి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): యూరియా కొరత, భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని శనివారం బీఆర్‌ఎస్ నాయకులు పరిగి వ్యవసాయాధికారులు, తహసీల్దార్,ఎంపీడీవోలకు వేర్వేరుగా వినతిపత్రాలను అందజేశారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తులు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపిపి అరవింద్‌రావు, మాజీ జడ్పీటీసీ మీర్‌మహమూద్ అలీ, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్‌లు ఆర్.అంజనేయులు, ఎ.సురేందర్,మాజీ మునిసిపల్ చైర్మన్ ఆశోక్, నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

పాఠశాలలో పాముల బెడద

బొంరాస్‌పేట్: బోడబండ తండా ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పాముల బెడద ఉందని ఉపాధ్యాయులు, విద్యార్థులు వాపోతున్నారు. ఈవిషయాన్ని తండాకు చెందిన నాయకులు మల్లేశ్, లక్ష్మణ్‌నాయక్ దృష్టికి తీసుకెళ్లడంతో శనివారం పాఠశాల ఆవరణలో చెట్ల పొదలు, పిచ్చిమొక్కల దగ్గర గడ్డి మందును పిచికారి చేయించారు.

వీధి నాటకోపాధ్యాయుల జిల్లా సంఘం ఎన్నిక

బొంరాస్‌పేట్: వీధి నాటకోపాధ్యాయుల జిల్లా సంఘాన్ని శనివారం ఎన్నుకున్నారు. శనివారంతుంకిమెట్లలో నిర్వహించిన సమావేశంలో జిల్లాలోని పలు మండలాలకు చెందిన 60 మంది నాటకోపాధ్యాయులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడిగా బషీరాబాద్ మండలంలోని కాశీంపూర్‌కు చెందిన కురువ అంజిలయ్య ఎన్నికయ్యారు.

ఉపాధ్యాయ దంపతులకు సన్మానం

మేడ్చల్ టౌన్: మేడ్చల్ బాలుర ఉన్నత పాఠశాలలో ఒకేషనల్ ఉపాధ్యాయులుగా పనిచేసిన కృష్ణపాల్ దంపతులను ఉద్యోగ విరమణ సందర్భంగా పాఠశాల పూర్వవిద్యార్థులు శనివారం సన్మానించారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

దుద్యాల: ఉపాధ్యాయులు తరగతి గదిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలని ఎంఈవోలు విజయరామారావు, వెంకటస్వామి అన్నారు. దుద్యాల, దౌల్తాబాద్ మండలాల్లోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శనివారం మండల కేంద్రంలో శిక్షణ నిర్వహించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

బషీరాబాద్: ఇందిరానగర్ కాలనీకి చెందిన భరత్ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఎం.నారాయణరావు, నవాంద్గీ సొసైటీ వైస్‌చైర్మన్ అజయ్‌ప్రసాద్ రూ.5వేల చొప్పున అందజేశారు.

మహాగర్జనను విజయవంతం చేయాలి

పరిగి: దివ్యాంగులు, ఇతర పెన్షనర్ల డిమాండ్లతో ఎల్బీస్టేడియంలో సెప్టెంబరు 9న నిర్వహించనున్న మహాగర్జనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రశాంత్ కోరారు. సెప్టెంబరు 9న ఎల్బీస్టేడియంలో మహాగర్జనలో భాగంగా శనివారం పరిగి మండలం రంగంపల్లి గ్రామంలో సమావేశాన్ని నిర్వహించారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

నవాబుపేట: యావపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కిష్టయ్య అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం గ్రామంలో నిర్వహించిన ఆయన అంత్యక్రియల్లో మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొని సంతాపం తెలిపారు.

జీవాలకు పీపీఆర్ టీకాలను వేయించాలి

కొడంగల్ రూరల్: ఎరాన్‌పల్లి గ్రామంలో ఎరాన్‌పల్లి పశువైద్య సబ్‌సెంటర్ జూనియర్ వెటర్నరీ అధికారి వెంకటయ్య శనివారం 648 గొర్రెలు, మేకలకు పారుడు రోగం(పీపీఆర్) వ్యాధి నివారణ టీకాలను వేశారు.

ధర్నాను జయప్రదం చేయాలి

కులకచర్ల: హైదరాబాద్‌లోని ఇందిరా పార్కులో సోమవారం పీఆర్టీయూ ఆధ్వర్యంలో నిర్వహించే సీపీఎస్ ధర్నాను జయప్రదం చేయాలని మండల అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బస్వరాజ్, గౌరవ అధ్యక్షుడు నర్సిములు గౌడ్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

పౌరహక్కులపై అవగాహన ఉండాలి

మోమిన్‌పేట్: పౌరహక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఎస్‌ఐ అరవింద్ అన్నారు. మేకవనంపల్లిలో శనివారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. పౌరహక్కులపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ

పరిగి: దాతల చేయూత అభినందనీయమని పరిగి ఎంఈవో గోపాల్ అన్నారు. మిట్టకోడూరు పాఠశాలలో దాత కోమటి రాజు సహకారంతో విద్యార్థులకు టై బెల్టులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు ఎండీ ఉస్మాన్‌అలీ, బుద్ధదేవ్, మాజీ సర్పంచ్ జగదీశ్వర్, వెంకటేశ్‌గౌడ్, జహంగీర్, బాలకిషన్, అనంతరెడ్డి, మల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సెప్టెంబరు 2న జోనల్‌స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

ఘట్‌కేసర్: వచ్చేనెల 2న 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఘట్‌కేసర్ జోనల్‌స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు జోనల్ కార్యదర్శి కె.శ్రీరాములు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అండర్ 14, అండర్ 17 విభాగాలలో బాలబాలికలకు వేర్వేరుగా పోటీలను నిర్వహించి జట్లను ఎంపిక చేస్తామన్నారు. వివరాలకు 8008420050 నంబరును సంప్రదించాలని కోరారు